**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.09.01.2019.**

**<u>మహిళల మెడలో బంగారు గొలుసులు స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడు అరెస్ట్</u>**

***నిందితుని వద్ద నుండి రూ.4 లక్షల విలువ గలిగిన బంగారు ఆభరణాలు స్వాధీనం***

కృష్ణాజిల్లా, బందరు, బలరాముని పేటకు చెందిన కొండవీటి శివాజీ(21), 10వ తరగతి వరకు చదువుకుని ప్రస్తుతం ధర్మాకోల్ తయారు చేసే కంపినీలో పని చేస్తూ చెడు వ్యసనాలకు అలవాటు పడి తను సంపాదించిన సంపాదన తన వ్యసనాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతే దొంగతనాలను చేయాలని నిర్ణయించుకుని బందరులో స్కూటీ బండిన దొంగిలించి దినిపై విజయవాడ వచ్చి ఒంటరిగా నడుచుకుంటూ వెళ్ళుతున్న మహిళలను టార్గెట్ చేసుకుని వారి వెనుకగా వెళ్ళి వారి మెడలోని బంగారు గొలుసులు లాక్కుని అక్కడ నుండి స్కూటీపై పారిపోవడం జరిగింది.

ఈ క్రమంలో పై నిందితుడు విజయవాడ నగరంలో పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-4, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, ఉయ్యూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం-7 స్నాచింగ్ నేరాలకు పాల్పడటం జరిగింది.

పై జరిగిన స్నాచింగ్ నేరాలకు బాధితులు పెనమలూరు, పటమట, ఉయ్యూరు పోలీస్‌స్టేషన్‌లలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో నిందితుడు ది.09.01.2019న ఉదయం సమయంలో సనత్‌నగర్, యూ.సి.టీస్టాల్ సమీపంలో స్కూటీ బండిపై మరలా నేరం చేయడానికి తిరుగుతుండగా స్థానికులు అనుమానంపై పెనమలూరు పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.4 లక్షల విలువైన 22 కాసుల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--